క్లుప్తంగా

ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది

గజ్వేల్‌రూరల్: విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్ట లేనిదని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించు కొని మంగళవారం పట్టణంలోని ఐఓసీలో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశా లల్లో విధులు నిర్వహిస్తున్న 15 మంది ఉపా ధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో 'గడా' ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ మల్లే శం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చం ద్రమోహన్‌రెడ్డి, ఎంఈఓ సునీత, వైస్ ఎంపీపీ బెల్లె కృష్ణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్ రెడ్డి భవనానికి నిధులు మంజూరు

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్ రెడ్డి సం ఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆ సంఘం ప్రతినిధులు మంగళవా రం రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావుకి ఆయన ని వాసంలో వినతిపత్రం అందజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ జగదేవ్ పూర్ రెడ్డి సంఘానికి రూ.50 లక్షలు మం జూరు చేశారు. ఎంపీటీసీ కవిత, లక్ష్మీ, మారు తి, వెంకట్‌రెడ్డి, సంజీవరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

యూరియా కృత్రిమ కొరతను నివారించండి

హుస్నాబాద్: హుస్నాబాద్‌లో ఎరువుల కృ త్రిమ కొరతను నివారించాలని రైతు ఐక్యత సంఘం నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ఎరు వుల దుకాణాల్లో యూరియా లేదంటున్నార న్నారు. లింక్ ప్రొడక్ట్ కారణంగా కృత్రిమంగా ఎరువుల కొరతను సృష్టించి ఎక్కువ లాభాలు వచ్చే నాసిరకమైన బయో ఎరువులు, ఆర్గానిక్ ఎరువులు, కాంప్లెక్స్ బాక్స్‌లు రైతులకు అంట గడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కల్లూరు భూమయ్య, గడ్డం కొమురయ్య, నమిలికొండ రాజయ్య, సాంబ మూర్తి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన సదస్సులో పాల్గొన్న డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు

కోహెడరూరల్(హుస్నాబాద్): ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. మం గళవారం మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో సర్పంచ్ నోముల పద్మకొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో టీఎస్ ఆర్టీసీ ప్రవేశపెట్టిన రాయి తీలు, సేవలపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లా డుతూ విహారయాత్రలు, వివాహాలకు ప్రత్యేక రాయితీతో బస్సులను అందిస్తున్నామన్నారు. వివరాలకు డిపోల్లో సంప్రదించాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎంసీ సామిల్, విలేజ్ బస్సు ఆఫీసర్ చంద్రమౌళి, మహేందర్ తది తరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

చేర్యాల(సిద్దిపేట): బైరాన్‌పల్లి అమరవీరుల స్ఫూర్తితో యువత ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కార్యాలయం నుంచి యువతతో కలసి బైక్ ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యు రాలు దాసరి కళావతి, సీపీఎం పట్టణ కార్యదర్శి నాగరాజు, శ్రీహరి పాల్గొన్నారు.

ప్రతీ పౌరుడు రాజ్యాంగం తెలుసుకోవాలి

దౌల్తాబాద్(దుబ్బాక): ప్రతీ పౌరుడికి భారత రాజ్యాంగం తెలుకోవాల్సిన బాధ్యత ఉందని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్ అన్నారు. మంగళవారం సామాజిక పరి వర్తన పాదయాత్రలో మండల కేంద్రంతో పాటు కోనాయిపల్లి, గొడుగుపల్లి, మహ్మద్‌షా పూర్ తదితర గ్రామాల్లో భారత రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. 18 సంవ త్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలన్నారు.

చలో హైదరాబాద్ విజయవంతం చేద్దాం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్ కార్మికులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 15వ తేదీన నిర్వహించతలపెట్టిన చలో హైద రాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని టీఎస్‌యూఈఈసీ నాయకులు పిలుపు ఇచ్చారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ ఆవరణలో విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

నేడు ఐఓసీ భవనం ప్రారంభం



హుస్నాబాద్ పట్టణ శివారులో కొత్తగా నిర్మించిన సమీకృత కార్యాలయాల సముదాయం

హుస్నాబాద్: పట్టణ శివారులో కొత్తగా నిర్మించిన సమీకృత కార్యాలయాల సముదాయ భవనం ప్రా రంభోత్సవానికి ముస్తాబైంది. ఈ భవనాన్ని బుధ వారం మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారం భించనున్నట్లు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తెలిపారు. పొట్లపల్లిలోని రామాలయ నిర్మాణానికి శంకుస్థా పన చేసిన తర్వాత శ్రీ స్వయంభూ రాజేశ్వర స్వామి ని దర్శించుకుంటారు. ఏసీపీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన తర్వాత సమీకృత భవన సముదాయాన్ని మంత్రి ప్రారంభి స్తారు. మ. ద్యాహ్నం మండలంలోని పొతారం(ఎస్)లో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమాయత్త భారీ బహిరంగ సభలో మాట్లాడ తారని ఎమ్మెల్యే తెలిపారు.

కార్యాలయాలన్నీ ఒకేచోట..

హుస్నాబాద్ శివారులో చేపట్టిన సమీకృత కార్యా లయాల సముదాయం నిర్మాణానికి ప్రభుత్వం రూ.18.50 కోట్లు మంజూరు చేసింది. 2018 జూన్‌లో ఈ సముదాయానికి మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ భవనంలోకి 17 కార్యాలయాలు షిఫ్ట్ కాను న్నాయి. కార్యాలయం చుట్టూ రూ.1.20 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించారు.

వారసులు కమ్యూనిసులే: సీపీఎం

సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తే ప్రజలు క్షమించరని మల్లారెడ్డి హెచ్చరిక

మద్దూరు(హుస్నాబాద్): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూ నిస్టులేనని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం దూళ్మిట్ట మండ లంలోని బైరాన్‌పల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాల్లో భాగంగా పార్టీ మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముం దుగా బురుజు వద్ద అమరవీరులకు నివాళుర్పించి ఎర్ర జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన గొప్ప పోరాటమన్నారు. ఇందులో 4500 మంది ప్రాణాలు అర్పించారని, ఒక్క బైరాన్‌పల్లిలోనే 116 మంది అమరులయ్యారన్నారు. ఆపోరాటానికి సం బంధం లేని వారు తాము వారసులమని చెప్పుకో వడం సిగ్గుచేటున్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాజీ జెడ్పీటీసీ దాసరి కళా వతి, రాళ్లబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకటమావో, చొప్పరి రవి కుమార్, బద్దిపడిగ కృష్ణారెడ్డి, బంద కింద అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న మల్లారెడ్డి

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేటఅర్బన్: ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ మహిళ లకు సూచించారు. సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి, మందపల్లి, ఎన్సాన్‌పల్లి గ్రామాలలో మంగళవారం రుతుప్రేమపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక శ్రద్ధతో రుతుప్రేమ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కార్యక్ర మంలో డాక్టర్ శాంతి, డీపీఓ దేవకీదేవి, వైస్ ఎం పీపీ అల్లం ఎల్లం, సర్పంచులు కమలాకర్‌రావు, కొమ్ము రాజయ్య, ఎంపీటీసీ నాగుల స్రవంతి, తది తరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

నియోజకవర్గంలోనే నివాసం

- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



మాట్లాడుతున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్: పదేళ్లలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ కార్యక ర్తలకే తెలియదని, బుధవారం నిర్వహించే పార్టీ కార్యకర్తల సమావేశంలో వారికి చెప్పాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను హుస్నాబాద్ నియో జకవర్గం కేంద్రంలోనే నివాసం ఉంటున్నానన్నారు. అంతేకాకుండా కరీంనగర్ నుంచి హుస్నాబాద్‌కు తన ఓటును మార్చుకుంటున్నట్లు తెలిపారు. అభివృద్ధిపై ప్రశ్నిస్తే ఈ ప్రాంతంలో తిరుగనివ్వ బోమని హెచ్చరిస్తున్నారని, చేసిన అభివృద్ధి గురిం చి ప్రజలకు చెప్పుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందన్నారు. 2004 నుంచి 2014 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందన్నారు. పార్టీ కార్యకర్త లను పట్టించుకోకపోవడంతో 2014లో కాంగ్రెస్‌ను ఓడించారని గుర్తు చేశారు. సమావేశంలో టీపీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

హడలెత్తిస్తున్న అడవి పందులు

అక్కన్నపేట(హుస్నాబాద్): పంట పొలాలపై అడవి పందులు దాడులు చేస్తూ హడలెత్తిస్తున్నాయి. మం డలంలోని చాపగానితండా శివారులో రైతు గుగులోతు సమ్మన్న రెండు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాడు. ఈ పొలాలను అర్ధరాత్రి అడవి పం దులు ధ్వంసం చేశాయి. పంట చేతికొచ్చే దశలో అడవి పందులు ధ్వంసం చేయడంతో రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది. దాదాపు రూ.75 వేల వరకు నష్టం జరిగినట్లు రైతు చెబుతున్నాడు. అలాగే కట్కూర్, దుబ్బతండా, రామవరం గ్రామ పరి ధిలోని బంగారులొద్దితండాతో పాటు తదితర గ్రామాల్లో సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న పంటలపై గుంపులుగా అడవి పందులు దాడులు చేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా పంట నష్టపోయిన వారికి పరిహారం అందించాలని వేడు కుంటున్నారు.



ధ్వంసమైన వరి పంట

రేపు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ పట్టణంలోని విజేత డిగ్రీ కళా శాలలో ఈనెల 14వ తేదీన వాక్ ఇన్ ఇంటర్వ్యూ(ప్రాంగణ నియామకాలు) నిర్వహిస్తున్నట్లు ప్రిన్సి పాల్ రాములు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ టైమ్స్‌ప్రో సహకారంతో శాశ్వత ప్రతి పాదికన ఇప్పటి వరకు వివిధ బ్యాంకులవారు నిర్వ హించిన ఇంటర్వ్యూలలో 15 మంది ఎంపికైనట్లు తెలిపారు. రెండు నెలలకోసారి ప్రాంగణ నియామ కాలు జరుగుతాయన్నారు. ఏదైనా డిగ్రీ, బీటెక్‌లో 50 శాతం మార్కులు కలిగి ఉండి 1996–2003 మధ్య జన్మించినవారు అర్హులన్నారు. వివరాలకు 8106 764 653 నంబరులో సంప్రదించాలన్నారు.

రాజకీయ దిష్టిబొమ్మ దహనం

హుస్నాబాద్: రాజకీయ పార్టీలు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు నాయకత్వ బాధ్యతలు ఇవ్వడంలేదని నిర సిస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ధర్మ యుద్ధం లో భాగంగా ధర్మసమాజ్ పార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధికార జేఏసీ ఆధ్వర్యంలో రాజకీయ దిష్టిబొ మ్మను దహనం చేశారు. ముఖ్యమంత్రి పదవి దళితుడికి కేటాయించి, కేబినెట్‌లో 93 శాతం అణ గారిన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి

సిద్దిపేటకమాన్: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని తెలంగాణ ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సంపత్ డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ఆమోదించేలా చర్యలు చేపట్టాలన్నారు.

సమాజ శ్రేయస్సే ధ్యేయం

ములుగు(గజ్వేల్): సమాజ శ్రేయస్సే ధ్యేయం గా పనిచేస్తున్న శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ సే వలు అభినందనీయమని జిల్లా కోఆప్షన్ స భ్యుడు సయ్యద్ సలీం అన్నారు. ములుగు మండలం లక్ష్మక్కపల్లి ఫంక్షన్ హాల్‌లో సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు విష్ణు జగతి ఆధ్వ ర్యంలో మంగళవారం నిర్వహించిన ట్రస్ట్ మాస సమావేశానికి హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ లాభాపేక్ష ఆ శించకుండా మానవ సేవే మాధవ సేవ లక్ష్యం గా శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్య క్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఆంజనేయులు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే మా మద్దతు



ప్రతాప్‌రెడ్డికి తీర్మాన పత్రం అందిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

- జగదేవ్‌పూర్ ఆర్యవైశ్యుల తీర్మానం
- ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి తీర్మాన పత్రం అందజేత

జగదేవ్‌పూర్(గజ్వేల్): అభివృద్ధి ప్రదాత, సీఎం కేసీ ఆర్‌కే తమ మద్దతు అంటూ జగదేవ్‌పూర్ ఆర్యవైశ్య సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసింది. తీర్మాన పత్రాన్ని మంగళవారం వెంకటేశ్వర స్వామి సాక్షిగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి అం దజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సం ఘం నాయకులు మాట్లాడారు. కేసీఆర్ మూడోసారి గజ్వేల్‌లో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. జగదేవ్‌పూర్, ఆర్యవైశ్యుల అభివృ ద్ధికి కృషి చేసిన సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌కే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్‌లో 1.50 లక్షల మెజార్టీతో కేసీఆర్ మూడోసారి గెలవడం, ప్రతిపక్షాలకు డిపా జిట్ దక్కందన్నారు. అభివృద్ధిలో మంత్రి హరీశ్ రావు కృషి ఉందన్నారు. జగదేవ్‌పూర్ ఆర్యవైశ్యులు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. కార్య క్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గ్రామ అధ్య క్షుడు నాగరాజు, ఎంపీటీసీ కవిత, ఆర్యవైశ్య జిల్లా యూత్ అధ్యక్షుడు చంద్రశేఖర్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళ రెఫరల్ సెంటర్ ప్రారంభం

గజ్వేల్: మహిళల ఆరోగ్య పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్సీ డాక్టర్ యాద వరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్‌లోని జిల్లా ఆసుప త్రిలో ఆరోగ్య మహిళ రెఫరల్ సెంటర్‌ను జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, 'గడా' ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషి ఫలితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం పేదలకు చేరువైందన్నారు. ఆరోగ్య మహిళ పేరిట క్లినిక్‌ల ఏర్పాటుతో పేదలకు మేలు జరుగు తుందన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పీటీసీ మల్లేశం, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి తదిత రులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో ఆరోగ్య మహిళ రెఫరల్ సెంటర్ ప్రారంభి స్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి

నంగునూరు(సిద్దిపేట): మండలంలోని గట్లమ ల్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళ రెఫరల్ సెంటర్‌ను జెడ్పీటీసీ ఉమ, మాజీ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. కార్య క్రమంలో సోమిరెడ్డి, సర్పంచ్ తిప్పని రమేశ్, ఎం పీపీ ఉపాధ్యక్షురాలు రేణుక పాల్గొన్నారు.

తల్లీబిడ్డ క్షేమానికి పోషణ్ అభియాన్

- సీడీపీఓ వెంకటరాజమ్మ

జగదేవ్‌పూర్(గజ్వేల్): తల్లీబిడ్డల క్షేమానికే పోషణ్ అభియాన్ మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని సీడీపీఓ వెంకటరాజమ్మ అన్నారు. మంగళవారం ఇటిక్యాల గ్రామంలో పోషణ్ అభియాన్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంపై బాలింతలు, గర్భిణులు, పిల్లల తల్లులు అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఆకుకూరలతో చేసిన వంటకాలతో పౌష్టి కాహారం అందుతుందన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో పెరటి తోటల పెంపకానికి చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, సర్పంచ్ చంద్ర శేఖర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ వెంకటరాజమ్మ

స్కూల్ బ్యాగుల పంపిణీ

సిద్దిపేటరూరల్: ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగ ళవారం నారాయణరావుపేట మండల పరిధి జక్కా పూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకో వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎం పీపీ బాలకృష్ణ, సర్పంచ్ దుర్గం పర్శ రాములు, ఏఎంసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, నాయకులు ఎల్లా రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షురాలు పద్మ, పీఏసీ ఎస్ చైర్మన్ కనకరాజు, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ బాల్‌రెడ్డి, ఎంపీటీసీ భానుచందర్, ఉపసర్పంచ్ కనకాంబరం, ఎర్త్ ఫౌండేషన్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లోగల పాఠశాలకు చెందిన 25 మంది విద్యా ర్థులు క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. మం గళవారం వారికి లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ సభ్యులు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా శశిధర్

కొండపాక(గజ్వేల్): కొండపాక మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా టి.శశిధర్‌కు మంగళవారం బాధ్య తలు అప్పగించారు. ఇక్కడ పనిచేస్తున్న పి.సుధాక ర్‌ను మెడ్చల్ జిల్లా ఉప్పల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

గృహలక్ష్మి పథకం నిధులు పెంచాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): గృహలక్ష్మి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు పెంచాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. మంగ ళవారం సిద్దిపేట పట్టణంలో నిర్వహించిన కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.3 లక్షలతో గృహ నిర్మాణం సాధ్యం కాదని, ఈ నిధులను రూ.6 లక్షలకు పెంచాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి రాగానే ఈ పథకానికి రూ.6 లక్షలు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గయాసుద్దీన్, ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సలీం, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

సంక్షిప్త వార్తలు

◆ నేడు క్రీడా జట్ల ఎంపిక

దౌల్తాబాద్(దుబ్బాక): నేడు ఎంజేపీ గురుకుల పాఠ శాలలో మండల స్థాయిలో అండర్ 14, అండర్ 17 కబడ్డీ, వాలీబాల్ ఖోఖో టోర్నమెంట్ పోటీలకు జట్ల ఎంపిక చేయనున్నట్లు మండల విద్యాధికారి బండి నర్సవ్వ, ఎంజేపీ పాఠశాల పీడీ వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం, గురువారం జరిగే క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొంటారన్నారు.

◆ మండల స్థాయి క్రీడా పోటీలు

హుస్నాబాద్: హుస్నాబాద్ మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడా పోటీలు మంగ ళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించారు. మండ లంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యా ర్థినీ విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈనెల 11వ తేదీన అండర్–17 బాలురు, బాలికలు, 12వ తేదీన అండర్ –14 బాలురు, బాలికలకు పోటీలు జరిగాయి. ఈ సంద ర్భంగా హెచ్ఎం బండారి మనీల మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.

◆ వైకుంఠధామం పనులు పూర్తి చేయండి

దుబ్బాక: పట్టణంలోని 12 వార్డు రేపల్లె వాడలో రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులను వేగవంతం చేయాలని దుబ్బాక మున్సి పల్ చైర్‌పర్సన్ గన్నె వనిత కాంట్రాక్టర్‌ను ఆదేశిం చారు. మంగళవారం వైకుంఠధామంలో జరుగు తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుబ్బాక అభివృద్ధి కేవలం బీఆ ర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. అతి త్వరలో మంత్రి హరీశ్‌రావు వైకుంఠధామం ప్రారంభిస్తారన్నారు.

◆ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు మద్దతు తెలపాలి

చేర్యాల(సిద్దిపేట): అధికార పార్టీ నేతలు చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు మద్దతు తెలపాలని జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి కోరారు. రెవెన్యూ డివిజన్ సాధనకు పట్టణ కేంద్రంలో చేస్తున్న రిలే నిరహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరు కున్నాయి. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిం చాలని డిమాండ్ చేస్తూ కొన్నేళ్లుగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు.

◆ శాంతియుతంగా పండగలు జరుపుకోవాలి

దుబ్బాక: శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ అన్నారు. మంగళవారం తన కార్యాలయ ఆవర ణలో గణేశ్ మండపాల నిర్వాహకులు, ముస్లిం మతపెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి యుత వాతావరణంలో వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ జరుపుకోవాలన్నారు. ఎవరైన అల్లర్లకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

◆ మట్టి సేకరణ

గజ్వేల్‌రూరల్: దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్ట లేనిదని బీజేపీ నాయకులు అన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పిలుపు మేరకు మేరా దేశ్ మేరీ మిట్టీ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం మట్టిని సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్ తదితరులు మాట్లాడారు. దేశరక్షణలో ప్రాణాలు వదిలిన అమరుల సంస్మరణ కోసం కేంద్ర ప్రభుత్వం దేశ రాజధాని ఢిల్లీలో అమృతవనం నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు.

◆ నేడు ఆయుష్మాన్ భవః ప్రారంభం

సిద్దిపేటకమాన్: జిల్లాలోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, సామా జిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయుష్మాన్ భవః కార్య క్రమం బుధవారం ప్రారంభించనున్నట్లు డీఎంహెచ్ కాశీనాథ్ మంగళవారం తెలిపారు. ప్రతీ శనివారం ప్రత్యేక ఆరోగ్య సేవలు అందిననున్నట్లు పేర్కొ న్నారు. కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వినోద్ బాబ్జి పర్యవేక్షిస్తారన్నారు.

◆ మట్టిపెళ్లలుపడి వ్యక్తికి గాయాలు

చేర్యాల(సిద్దిపేట): బావి తవ్వుతుండగా మట్టిపె ళ్లలు పడి ఒకరు గాయపడ్డారు. ఈ ఘటన మండ లంలోని చిట్యాలలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన రైతు నారాయణరెడ్డి వ్యవ సాయ బావిని కొంత మంది తవ్వుతున్నారు. ఈక్ర మంలో పై నుంచి మట్టి పెళ్లలు పడటంతో బల్లపు రాములుకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడి స్వస్థలం జనగామ జిల్లా ఖిలాషాపూర్ గ్రామం.